## అడల్ట్స్ ఓన్లీ కథ! A

మాధవ్‌కి లొంగిపోతానని నీ వేణి ఏ రోజూ అనుకో లేదు. అగ్నిసాక్షిగా నలుగురి ందు తను తాళికట్టిన భార్య పదేళ్ళు కాపురం చేశాక మరో మగాడ్ని ప్రేమిస్తుందని నీలవేణి భర్త శ్రీనివాస్ అనుకోలేదు.

కాని అనుకోనిది జరగడమే జీవిత కదా!

★★★

స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే శ్రీనివాస్ తరచూ క్యాంప్‌లు వెళ్తుంటాడు. ఎక్కడెక్కడివో మారుమూ ల్లెలకు వెళ్ళినవాడు సాయంత్రం గాని తిరిగిరాడు.

ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్ చాలా టఫ్ సబ్జెక్ట్స్ అను ంటారు గాని శ్రీనివాస్ మాత్రం జీవితంలో ఉద్యోగం లేకుం కష్టపడే బదులు ఉద్యోగం కోసం కష్టపడడం నయమనుకు డు.

అందుకే ఎం.ఏ ఎకనామిక్స్ చదివి, సెంట్రల్ ర్నమెం ట్‌లో స్టాటిషియన్ ఉద్యోగం సంపాదించాడు. అ ్యగంలో చేరేటప్పుడే తెలుసు కొన్ని ఊళ్ళు తిరగాల్సి వస్తుం .

ఎంత చేసినా లెక్కలు తరగవు, ఒ కొలిక్కి రావు. క్కోసారి విసుగుపుట్టినా వచ్చే జీతం ఆ విరక్తిని తగ్గిస్తుంటుం జీవితం పెద్దగా ఒడిదుడుకుల్లేకుండా చాలా సాఫీగా, తకంటే రొటీన్‌గా జరిగిపోతోంది, ముఖ్యంగా ఆ రోజు ్యహ్నాం వరకూ.

"రాత్రికి వీలయితే ఇంటికొస్తాను. లేకపోతే ఆ వు న్నే నైట్ హాల్ట్ చేయాల్సి వస్తుంది" పొద్దున్న క్యాంప్‌కి ల్దేరేట ప్పుడు చెప్పాడు శ్రీనివాస్.

నీలవేణి ఏమీ మాట్లాడలేదు. కాని, ఆమె కళ్ళల్లో మెరు పువచ్చింది. బరువుగా ఊపిరి పీల్చి వదిలింది.

పెళ్ళయిన కొత్తలో రోజూ ఆఫీసుకి బయల్దేరేట డు ఓ ముద్దు మామూలు తీసుకుని బయల్దేరేవాడు. ఏళ డచిన కొద్దీ ముద్దులోని మాధుర్యం తగ్గిందో-లేక పిల్లలు స్తారనే సిగ్గు అడ్డొచ్చిందో తెలియదు గాని అలాంటి ముద్దు మామూళ్ళు అందుకోవడం మానేసి, ఎన్ని రోజు యిందో వారికే తెలియదు.

కాని...ఆ రోజు మాత్రం నీలవేణి చాలా ముద్దొచ్చింది శ్రీనివాస్‌కి. "ఒక్క సారి లోపలికొస్తావా? నీతో చిన్నపని ఉంది" అన్నా

**ప్రసాద్ తోట**

అదేమిటో అర్థం చేసుకోలేని తెలివి తక్కువది నీల వేణి. నవ్వు అణచుకుని "పని మీద బయల్దేరిన వా మళ్ళీ వెనక్కి రాకూడదు" అంది.

ఆ మాట శ్రీనివాస్ మీద చాలా ప్రభావాన్ని చూ చింది. తన ముద్దు మామూలు రాత్రికి వాయిదా వేసుక పూరె ళ్లాడు.

బయల్దేరుతూ, వెనక్కి తిరిగినందుకో, ఏమో.. యదు గాని, అక్కడికొచ్చిన పని జరగలేదు. జీవితంలో లిసారి క్యాంప్ ప్లానింగ్ దెబ్బతింది.

మధ్యాహ్నం మూడింటికల్లా ఇంటికి చేరుకునా శ్రీని వాస్.

ఎండ ఎక్కువగా ఉంది. వీధిలో ఎవరూ తిరగడం లేదు. చాలామంది మధ్యాహ్నం పూట నిద్రపోవడమో, లేదా టీవీ ఛానెల్‌లో సినిమా చూస్తుండటమో చేస్తుంటారు.

నీలవేణి నిద్రపోయిందా-ఏదన్నా సినిమా చూస్తుందా? అనుకుంటూ ఇంటి మెయిన్‌గేటు తలుపుతెరిచాడు.

పక్క పోర్షన్ వాళ్ళెవరూ వూళ్ళో లేరు.

నీలవేణి తమ పోర్షన్ లోపలి నుంచి తాళం వేసింది. మెయిన్‌గేటు తెరచిన అలికిడికి కూడా నీలవేణి బయటికి రాలేదు. కాలింగ్‌బెల్ నొక్కుదామని ఒక్క క్షణం ఆగిపోయాడు. నీలవేణి నిద్రపోతుందేమో? పొద్దుటి నుంచి పనిచేసి, చేసి అలసి పోయింది. ఎందుకు డిస్టర్బ్ చేయడం? ఒకోసారి వంటగది తలుపుదగ్గరకువేసి ఉంచుతుంది నీలవేణి. పెరట్లోంచి వెళ్దామనుకుంటూ పక్కనే ఉన్న సందులోకి నడిచాడు శ్రీనివాస్.

పడకగది కిటికీ దగ్గరకు వచ్చేటప్పటికి ఏవో గుసగుసలు, మూలుగులు వినబడ్డాయి.

శ్రీనివాస్ అడుగుముందుకు పడలేదు.

ముందు టీవీ లోని ఏ ప్రోగ్రామ్‌లోనివో ఆ సౌండ్స్ అనుకున్నాడు.

కొద్దిక్షణాల్లోనే అర్థమైంది. ఆ మూలుగు నీలవేణిది, పడక గదిలో ఎంతటి పారవశ్యం కలిగితే ఆ గుసగుసలు వినబడతాయో అన్నేళ్ళు కాపురం చేసిన శ్రీనివాస్‌కి తెలియంది కాదు.

తన చెవులు తనే నమ్మలేకపోయాడు. ముందు భ్రమ అనుకున్నాడు, ఆ తర్వాత సగటు అనుమానపు మొగుడిలా ఆలోచిస్తున్నాననుకున్నాడు.

అతని ఆలోచనలు, అంచనాలు ఓ కొలిక్కిరాకముందే ఈసారి చాలా స్పష్టంగా నీలవేణి గొంతు వినబడింది.

నిజంగా నువ్వు నన్ను ప్రేమించడం నా లక్ మధూ!"

"నో...నో...ఆ అదృష్టం నాది నీలా! నిన్ను దగ్గరగా చూస్తేనే చాలనుకునేవాణ్ణి. అలాంటిది నిన్నింత దగ్గరగా దక్కించుకోవడం నా లక్! కాకపోతే చిన్న బాడ్‌లక్ ఏమిటంటే- నీకు పెళ్లి కాకుండా ఉంటే ఎంత బాగుండేది? లేవదీసుకుని వెళ్లి, పెళ్లాడేవాడ్ని"

"నిజంగా!"

"నీ పెదాలమీద ఒట్టు!"

"హేయ్...ఛీ!"

నవ్వులు...దానికి జతగా



